RNI Regd No. 06225/99

## సాహిత్యం వివరాలు

| | | |
|---|---|---|
| 1. | ఐశ్వర్యము యొక్క మానసికస్థితి | 300.00 |
| 2. | శ్రీమహాకాల చక్రవర్తి యంత్ర ధ్యానము | 100.00 |
| 3. | నవ్యయుగావతరణకు ఏకాదశ పుష్పాలు | 140.00 |
| 4. | నవయుగ సాహిత్యము (ప్రజ్ఞావతార కథామృతము) | 180.00 |
| 5. | పరివ్రాజకుల కరదీపిక | 180.00 |
| 6. | యూనివర్సల్ మైండ్ | 130.00 |
| 7. | అమృతత్వ విద్య | 120.00 |
| 8. | నవయుగాన్ని నిర్మించే సావిత్రీ సాధన | 150.00 |
| 9. | ఆణిముత్యాలు (భగవద్గీత ముఖ్యాంశాలు) | 130.00 |
| 10. | ఆత్మకథ | 60.00 |
| 11. | విశిష్ట యోగసాధనలు | 60.00 |
| 12. | అకల్ట్ అనాటమీ, వేదిక్ వాస్తు, అస్ట్రాలజీ, హోమియోపతి | 60.00 |
| 13. | ఆధ్యాత్మిక విద్య లక్ష్యము | 30.00 |
| 14. | యమ నియమాలు | 30.00 |
| 15. | త్రిముఖీ గాయత్రీమాత ధ్యానవిధానము | 25.00 |
| 16. | శ్రీసూక్తము | 20.00 |
| 17. | ప్రకృతి ఎల్లప్పుడూ కరెక్టే | 15.00 |

**ప్రతులకు :**

✧ పి. సీతారాముడు — భీమవరం — 90106 47325
✧ శ్రీమతి బి. అనూరాధ — రేపల్లె — 90309 80315
✧ శ్రీమతి కె. సౌజన్య — విశాఖపట్నం — 98858 74477

భూమి స్వర్గముగా మారటానికి
మానవజాతి సాధించవలసిన
5 లక్ష్యాలు

ఒకే శక్తి - సూర్యకిరణాల శక్తి
ఒకే ధర్మము - దేహములే దేవాలయాలు
ఒకే విశ్వము - ఎల్లలు లేని యుద్ధాలు లేని ప్రపంచము
ఒకే భాష - ప్రేమ, మౌనము
ఒకే కరెన్సీ - ఒకే వినిమయ సాధనము

# స్వర్ణయుగము

నూతన యుగపు మాసపత్రిక



ఆదర్శవంతమైన జీవితమే అతి సరళమైనదని నా వ్యక్తిగత అనుభవము. దానిలో ప్రకాశము, సంతోషము, ఉల్లాసము, అన్నీ ఉన్నాయి.

-- నేను నా అనుభవాల సాక్షిగా ఉజ్వలమైన జీవితము జీవించండి అని గోల చేస్తూ సంవత్సరాలు గడిచిపోయాయి.

-- కానీ ఎంత మంది దానిని విన్నారు? విన్న వాళ్ళలో ఎంత మంది దానిని పాటించారు?

-- పండిత శ్రీరామశర్మ ఆచార్య

రూ. 20.00 ఫిబ్రవరి 2013 86

10.2.13 నాటికి స్వర్ణయుగము మాసపత్రిక సభ్యుల సంఖ్య : 132

## విషయ సూచిక


✧ అంతరంగాన్ని పరిష్కరించే అద్భుత సాధనం "ప్రజ్ఞావతార కథామృతం" 4

"ప్రజ్ఞావతార కథామృతము" నుండి
ఈ దిగువ వ్యాసములు అందజేయబడుచున్నవి

✧ నా ఉపలబ్ధులన్నీ "ప్రభు సమర్పిత" సాధనాత్మక జీవిత విధానము మీద ఆధారపడినవే 12

✧ చెప్పేవాళ్ళు, వినేవాళ్ళు ఇద్దరూ దొందుకు దొందే 20

✧ భౌతికవాదులే నిజమైన త్యాగులు, తపస్వులు 22

✧ భౌతికవాదంతో పొందేది తక్కువ, పోగొట్టుకునేది ఎక్కువ 26

✧ పూజ యొక్క 6 గంటలు మిగిలిన 18 గంటలకు ప్రేరణ ఇచ్చేది 30



సంపుటి - 8 సంచిక - 2

స్వర్ణయుగము మాసపత్రిక

సంవత్సర చందా : రూ. 240.00

ఆంధ్రా బ్యాంక్ ఆన్‌లైన్ ఎకౌంట్ నెం.
00461 00110 20050
IFSC Code : ANDB 0000046



చందా పంపించవలసిన చిరునామా :
పి. సీతారాముడు,
8-2-6/9-1, ప్రశాంతి వీధి,
నర్సయ్య అగ్రహారం,
భీమవరం - 534 201, ప.గో. జిల్లా.
ఫోన్ నెం. : 08816 - 231459
90106 47325



Printed and Published by P. Sita Ramudu and Printed at Akhanda Gurusatta Offset Printers, Bhimavarm and Published at 8-2-6/9-1, N. Agraharam, Bhimavaram, W.G. Dt., A.P.
Editor : P. Sita Ramudu




ఓం సాయి వేంకటేశ శ్రీరాం ఓం

ఈ దిగువ పరిజనుల భాగస్వామ్యముతో ఈ సంచిక వెలువడినది

| | |
|---|---|
| శ్రీమతి కె. భానుమతి | హైదరాబాద్ |
| శ్రీమతి జి. జయప్రద | హైదరాబాద్ |
| శ్రీమతి బి. అనూరాధ | రేపల్లె |
| శ్రీ కె. శివరామయ్య | హైదరాబాద్ |
| శ్రీమతి ఏ.వి. మీనాబాయి | హైదరాబాద్ |
| శ్రీమతి ఎస్. అనూరాధారాణి | హైదరాబాద్ |
| శ్రీ ఎమ్. నారాయణరావు | హైదరాబాద్ |
| శ్రీమతి కె. సౌజన్య | విశాఖపట్నం |
| శ్రీ ఏ. వెంకటేశ్వరరావు | హైదరాబాద్ |
| శ్రీమతి సి. లలిత | హైదరాబాద్ |
| శ్రీమతి కె. నాగమణి | అమలాపురం |

పై పరిజనులు అందరికి హృదయపూర్వక కృతజ్ఞతలు

గురు సీతారామ్



శ్రీ పాశం గోవిందరాజులు, భానుమతి దంపతుల జ్యేష్ఠ కుమారుడు చి॥ దిలీప్ కుమార్ 13.2.2013 న చి॥ల॥సౌ॥ భావన జ్యోతితో గృహస్థాశ్రమములోకి అడుగుపెట్టిన సందర్భముగా నూతన దంపతులకు స్వర్ణయుగము మాసపత్రిక తరపున శుభాభినందనలు. పూజ్య గురుదేవుల అనుగ్రహం కొలకి నిరంతరం లభించునుగాక!

# అంతరంగాన్ని పరిష్కరించే అద్భుత సాధనం "ప్రజ్ఞావతార కథామృతం"

(10.2.2011 న ఒంగోలులోని శ్వేతద్వీపంలో పూజ్య గురుదేవులు పండిత శ్రీరామశర్మ ఆచార్య వ్రాసిన వ్యాసాలతో వెలువడిన "ప్రజ్ఞావతార కథామృతము" పై డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారు ఇచ్చిన వివరణ

వేదాలు, పురాణాలు, స్మృతులు, ఇంత వ్రాశానే. కానీ నాకే మనశ్శాంతి లభించలేదు కదా! ఇంక కలియుగంలోని మానవులకి ఇవన్నీ ఎలా అర్థమౌతాయి అని విచారంగా కూర్చుని ఉంటాడు వేదవ్యాసుడు.

అప్పుడు అక్కడికి నారదుడు వచ్చి,

❀ "అసలైనది భగవత్ కథామృతం కావాలి, స్టోరీ కావాలి.
ఆ భగవంతుడి కథ చెప్పలేదు నువ్వు.

-- ఇవంతా ఎందుకూ పనికిరావు. మిగిలేది అదే.

-- అది మీ జీవితాన్ని కరెక్ట్ చేస్తుంది. మీ జీవితాన్ని మారుస్తుంది.
అది నువ్వు తయారు చెయ్యలేదు" అని చెబుతాడు.

అప్పుడు వ్యాసుడు భాగవతాన్ని వ్రాశాడు.
అందుకనే భాగవత కథకి చాలా వేల్యూ ఉండేది. అది చాలా గొప్పది.

కానీ అది ఇప్పుడు పని చెయ్యదు.

☝ ఈ "ప్రజ్ఞావతార కథామృతం" దాని బాబుగా ఉంటుంది.
అందుచేత ఇప్పుడు ఇది ప్రపంచానికి వెళ్ళాలి.



☝ అందుచేత మొట్టమొదట మీరు నేర్చుకోవాల్సింది ఏమిటంటే,
ప్రజ్ఞావతార కథామృతాన్ని భాగవతం బదులు చదవటం నేర్చుకోవాలి.

**ఇప్పుడున్న భాగవత కథలు ఏ స్థితికి వచ్చాయంటే,**

అసలు భాగవతం ఎందుకు చదువుతున్నామో కూడా మర్చిపోయాం.

అది అయిపోయింది. ఇంక దాని గురించి చెప్పేది లేదు.
చెప్పినా అర్థమయ్యేది కాదు.
ఎందుకంటే, ఇట్ స్టార్ట్స్ విత్ కృష్ణ మృత్యువు.

భాగవతం కృష్ణుడి చావుతో స్టార్ట్ అవుతుంది.
ఎందుకు? ఎందుకు?

కృష్ణుడు పుట్టాక ఆయన చేసిన పనులన్నీ కూడా ఆయన పుట్టినప్పుడే గీత పడి ఉంది. పుట్టబోయేటప్పుడే ఆయనకు తెలుసు ఏవేం చేయాలో.

మరి మన జీవితం అలా ఉందా?

❀ కృష్ణుడిలా జీవించకు.
ఇంకొకడిని కాపీ చేయటం ఫూలిష్‌నెస్!

అది ఎప్పుడూ గుర్తుంచుకోండి. వాడు ఎంత గొప్పవాడైనా కాపీ చేయకండి.

☝ కానీ కృష్ణుడికే కాదు, ఖచ్చితంగా మీ జీవితానికి కూడా ఓ లక్ష్యం ఉంది.

కృష్ణుడికి లక్ష్యం ఉందా, లేదా? మరి మన జీవితానికి?

❀ ప్రజ్ఞావతార కథామృతం చదవటం ఎందుకంటే,
ఏ డైరెక్షన్‌లో వెళ్ళాలో అక్కడ మనకి తెలుస్తుంది.

మనకి జీవితం గురించే తెలియదు. ఇంక ఈ జీవితంలో పని ఏంటో ఏం చెబుతాం? అది ఇక్కడ చెప్తున్నాడు. వెరీ క్లియర్?

❀ కృష్ణుడే కాదు, మనమందరం కూడా ఎందుకు పుట్టాము అంటే, ఒక లక్ష్యంతో పుట్టాం. అందరూ.

***ఎందుచేత అంటే,***

నువ్వు 84 లక్షల శ్రేణుల్లో ఉన్నవాడివి. అందుచేత నువ్వు ఒక్కడివీ చూసుకుంటే, నీ జీవితం వెనకాతల 83,99,999 జీవితాల బ్యాక్ గ్రౌండ్ ఉంది.

అందరికీ ఈ బ్యాక్ గ్రౌండ్ ఉంది.

భాగవతంలో అది వ్రాయమన్నాడు. భాగవతం అందుకు చెప్పాడు వేదవ్యాసుడుకి నారదుడు. ఇది వరకు అది చదివేవాళ్ళం అందరం.

భాగవతాన్ని అలాగ చదివేవాళ్ళు కనుక భారతదేశం అలా లేచింది.

కానీ ఇప్పుడు అయిపోయింది అది.

ఇప్పుడింక ఈ ప్రజ్ఞావతార కథామృతం మన జీవితానికి గైడెన్స్ ఇస్తుంది.

భాగవతం అనేది ఒక గురువు యొక్క చరిత్ర.

జగద్గురువు అయిన శ్రీకృష్ణుడు యొక్క చరిత్ర.

రామాయణం కూడా గురు చరిత్రే. భరతుడు రామ పాదుకల్ని ప్రతిష్టించి రాజ్యం చేస్తాడు. ఈ విధంగా గురు పాదుకల్ని పూజించడం అనేది రామాయణం తోనే మొదలయింది.

❀ ఈ భాగవతం చదివినా, రామాయణం చదివినా, సాయి చరిత్ర చదివినా, ఏ గురువు యొక్క చరిత్ర చదివినా, అసలు ఎందుకు చదవాలి అంటే, మూడింటి కోసం చదవాలి.

***అందులో మొదటి స్టెప్ ఏమిటంటే,***

① వాసనలు - "సాధనా విధానము"గా మారాలి.



వాసనలు ఉన్నాయి. వాసన అంటే సెక్స్ అనే కాదు. వాసన అంటే డిజైర్స్.

***డిజైర్స్ దేనికి మారాలి?***

సాధనగా మారాలి.

మన జీవితంలో ఏవో డిజైర్స్ ఉంటాయికదా!

కానీ ప్రతీ డిజైర్ని కూడా సాధనగా మార్చొచ్చు.

దీనికి నేను బ్లేడు ఉదాహరణ చెప్తాను.

చిన్న కుర్రాడు బ్లేడుతో కోసుకుని ఏడుస్తాడు.

ఇంకొకడు అదే బ్లేడుతో పిక్ పాకెటర్ అవుతాడు.

ఇంకొకడు అదే బ్లేడుతో ఆపరేషన్ చేసి చనిపోవాల్సిన వాడిని బ్రతికిస్తాడు.

***తేడా ఎక్కడ ఉంది?***

బ్లేడులో ఏం లేదు. వాసన, డిజైర్స్.

ఆ డిజైర్ సాధన వల్ల ఉండాలి. ఒక డాక్టర్కి నైఫ్ని ప్రాణదాయినిగా ఉపయోగించడం ఎలా వస్తుంది? సాధన వల్ల వస్తుంది. బ్లేడు అదే.

***అందుచేత గురువుగారి కథామృతం దేనికి వాడాలి మీరు?***

సాధనగా వాడాలి. అది ఫస్ట్ స్టెప్.

② కుతర్కముల సమూహము - "సజల శ్రద్ధ"గా పరిణతి చెందాలి.

కుతర్కం కావలసినంత ఉంటుంది మనలో.

కుతర్కం అంటే, ఆత్మ, పరమాత్మ డిస్కషన్ చేస్తారు. గీతలో భక్తి యోగమా, ధ్యానయోగమా లేకపోతే కర్మయోగమా అని డిస్కషన్.

లేదా ఉపనిషత్ ఏమంటుందో తెలుసా? రామాయణం గురించి తెలుసా? అంటూ మొదలెడతారు. వినేవాళ్ళు లక్షలాదిమంది టీవీలో కనిపిస్తారు.

అదంతా ఎందుకు? కుతర్కము.

❀ కుతర్కము అంటే ఉపయోగపడని డిస్కషన్ అని అర్థం. నెగిటివ్ అని కాదు. ఉపయోగపడదు అది.

***కానీ కుతర్కం దేనికి మారాలి?***

సజల శ్రద్ధకి మారాలి.

శ్రద్ధ ఉంటే ఏం చేస్తాం? దాన్ని ప్రశ్నించకుండా చేస్తాం.

కానీ ఆ శ్రద్ధ ఎలా ఉండాలి? సజల. దానికి ఒక ఎబ్జెక్టివ్ పెట్టాడు. జలం అనలేదు. స-జల. జలం అంటే ఏమిటి? అది మీరు ఆలోచించుకోవాలి.

③ సంశయాకుల చిత్తవృత్తులు - "కదల్చలేని సుస్థిర విశ్వాసము"గా పరిణతి చెందాలి.

సంశయం, డౌట్‌ఫుల్. .. అన్నీ డౌట్సే.
అది దేనికి మారాలి? కదల్చలేని సుస్థిర విశ్వాసంగా మారాలి.

సుస్థిరమైన విశ్వాసం.

శ్రీ మీరు నిజంగా ఒక కథ చదివితే, ఆ కథలోని జీవితం మీకు రావాలి. లేకపోతే ఎందుకు ఆ కథలు?

అందుకే టీవీవాళ్ళు అడిగినా ఎవర్రా వినేది అని నేను చెప్పనన్నాను. కానీ అదీ అవసరమే. ఒక లక్ష మంది వింటే ఇద్దరైనా మారరంటావా? అది వేరే విషయం. కానీ ఇద్దరు కోసం లక్షమందికి చెప్పటం నాకు ఇంట్రస్ట్ కాదు. మీరు చాలు నాకు.



❀ ఇది వరకు మనం చదివే స్టోరీస్ ఉన్నాయే, అవే అసలు కరెక్ట్ లెర్నింగ్ వర్క్ అని ఇప్పుడు డాక్టర్లు, సైకాలజిస్టులు, సైంటిస్టులు కూడా ఒప్పేసుకుంటున్నారు.

శ్రీ ఈ స్టోరీల గురించి ఆ సైకాలజిస్టులు ఏం చెప్తున్నారు అంటే, ఆ కథామృతం ఉందే, అది కృష్ణుడిది అయినా, క్రైస్ట్‌ది అయినా, ఏ మహాత్ముడిదైనా, ఆ కథ మన సంస్కారాలను క్లీన్ చేస్తోంది.

కానీ మనం ఆ కథల్ని అలా చదవటంలేదు.
అలా చదివితే ఆ క్లీనింగ్ తొందరగా అవుతుంది.

ఇది వరకు రామాయణం అదీ చిన్నప్పుడే అమ్మలు, బామ్మలు చెప్పేసేవారు. కరెక్ట్‌గా వెళ్ళిపోయేది. ఇప్పుడు అవి చెప్పటానికి తల ప్రాణం తోకకొస్తోంది.

ఇప్పుడిప్పుడు టీవీలో కామిక్స్ అద్భుతంగా డెవలప్ చేశారు.
సరే, అది ఓకే. లెట్ దెమ్ డూ ఇట్.

కానీ భగవత్ కథ అనేది "అమృతము" అని మనం మర్చిపోయాం.

అసలు మనం ఎందుకు పుట్టాము అని ఎన్నిసార్లు నేను చెప్తోన్నా ఎవడూ వినటం లేదు. "ఒరేయ్ నువ్వు ఎందుకు పుట్టావురా?"

ఉద్యోగాలు చేసుకుంటున్నాం, డబ్బులు తెస్తున్నాం.
కోటిలో ఒకడు కోటీశ్వరుడు, ఇంకొకడు ప్రెసిడెంటో ఏదో అవుతాడు.

మీకు తెలుసా గత జన్మలో అమెరికన్ ప్రెసిడెంట్ ఇప్పుడు లేబరర్‌గా ఉన్నాడు. ఫిజికల్‌గా ఫ్యాక్ట్ అది. ప్రెసిడెంట్ అయినా వాడికి ఎందుకు పుట్టామో తెలియకపోతే వచ్చే జన్మలో లేబరర్‌గా పుడతాడు.

పుట్టాక ఇంక ఆ జీవితం చికాకు అవుతుంది కదా. నేచురల్ అది.

ప్రెసిడెంట్‌గా ఉన్నప్పుడు ఏదైనా చేయగలిగితే బాగా చేసుకోగలం. ఇప్పుడు లేబరర్‌గా ఉన్నాడు అమెరికాలో. ఏం చేసుకుంటాడు వాడు?

మరి మీరు ఇప్పుడు సుఖంగానే జీవిస్తున్నారు కదా,
ఏం చేస్తున్నారు జీవితం గురించి?
అసలు జీవితం అంటే ఏమిటనేది తెలిసి ఏడిస్తేనే కదా చేయటానికి.

గురువులు చెప్తూనే ఉన్నారు. అందులో భరద్వాజ మాస్టారు చాలా బాగా చెప్పాడు. ఆయన చనిపోవడం గురించి ఆయనకు ముందే తెలుసు అని చెప్పారు. ఆయనకు ముందే తెలిస్తే మనకెందుకురా? నీకు తెలుసా? నీకు కూడా అలాగే తెలియాలి అనికదా ఆయన చెప్పుంటాడు. అర్థమవుతోందా?

భరద్వాజ గురువు పాకలపాటి గురువుగారు అడవిలో ఉండేవాడు. ఆయనకు బట్టలు ఎవడిచ్చేవాడు? ఎలా ఉండేవాడు? ఎవరితో జీవించాడు? అక్కడున్న అడవి మనుషులకు ఆయన ఏం చెప్పాడో ఒక్కడికీ తెలియదు.

ఎందుకు అక్కడ అలాంటి వాడు జీవించాడు?
మామూలు వ్యక్తా, ఎందుకూ పనికిరానివాడా? లక్ష్యం ఉన్నవాడేకదా!
భరద్వాజ పట్టాడు ఆయన్ని.

మహాపురుషుల జీవన చరిత్రలో మీరు ఏం పట్టుకుంటున్నారు?

స్వామి సమర్థ, అక్కల్‌కోట మహరాజ్, గులాబ్ బాబా, చీరాల అవధూత మొదలైన మహాత్ముల గురించి మీరు చదువుతున్నారుకదా!

అందరి జీవిత చరిత్ర ఒకటేనా? ఒకటిగా ఉండదు కదా?

❀ మీరు అది ఒకటీ గుర్తుంచుకోండి.
ఒక గురువు ఇంకొకరి పని మళ్ళీ చేయడు.



ఒకలాగ ఒక సైంటిస్టు చెప్పేశాక, రెండో సైంటిస్టు దాన్ని ఇంక చెప్పన పుడు ఈ గురువులు అందరూ సైంటిస్టుల బాబులు.

వాళ్ళది ఒకే లైఫ్ ఉంటుందిరా? ఉండదుకదా!

శ్రీ అందుచేత ఒక గురువు యొక్క కథ మనలో ఒక రకమైన మార్పు తీసుకొని వస్తే, ఇంకొక గురువు యొక్క కథ మనలో ఇంకొక రకమైన మార్పు తీసుకొస్తుంది.

కానీ ఆ విధమైన మార్పు రావాలి అంటే, రెండు తెలియాలి,
"శ్రద్ధ, విశ్వాసం". కానీ ఇవి ఉన్నాయా మన జీవితంలో?

మీకు దేని మీద విశ్వాసం ఉందిరా? డబ్బు. అంతేగా!

శ్రీ జీవితంలో డబ్బు ఉపయోగపడుతుంది.
కానీ యాక్చువల్‌గా డబ్బును కాదు నువ్వు వాడుతోంది, "టైమ్".

ఆ టైమ్‌లో నువ్వు ఎంతో కొంత పని చేస్తావు. దానికి తగిన డబ్బు వస్తోంది. అందుచేత డబ్బు అంటే టైమ్ అని మీకు ఇప్పుడైనా అర్థమయిందా?

కానీ నువ్వు టైమ్‌ని ఉపయోగిస్తున్నావా?

నీ టైమ్‌ని ఇంకొకడికి ఇస్తున్నావు. వాడు నీకు డబ్బు ఇస్తున్నాడు.
అంటే మీ టైమ్‌ని వాడు ఉపయోగించుకుని మీకు డబ్బు ఇస్తున్నాడు.

మీకు అసలు సిగ్గు ఉందిరా? అదా లైఫ్?

మీరు ఆలోచించుకోండి. మీ టైమ్‌ని మీరు ఎలా ఉపయోగించుకోవాలో గురు చరిత్రలు, ప్రజ్ఞావతార కథామృతం మొదలైనవి చెబుతాయి. ఆ కోణంలో వాటిని అధ్యయనం చేయండి.

❀✻❀

# నా ఉపలబ్ధులన్నీ "ప్రభు సమర్పిత" సాధనాత్మక జీవిత విధానము మీద ఆధారపడినవే

పూజ్య గురుదేవులు పండిత శ్రీరామశర్మ ఆచార్య వ్రాసిన వ్యాసాలతో వెలువడిన "ప్రజ్ఞావతార కథామృతము" నుండి

చాలా మంది పరిజనులు నా సాధన, దాని ఫలితాలు గురించి విశదంగా తెలుసుకోవాలి అనుకుంటారు. ఇది స్వాభావికమే.

నా భౌతిక స్థూల జీవితములో బహిర్గతమైన అంశాలు లోకుల దృష్టిలో అద్భుతమైనవి. వానిలో రకరకాల సిద్ధులు, చమత్కారాలు, అలౌకికమైన సంఘటనలను గమనించవచ్చు. వాటి వెనుక ఉన్న రహస్యాలను తెలుసుకోవాలి అనే ఉత్సాహము స్వాభావికమే. అందువల్ల పరిజనులు నా ఆత్మకథ తెలుసుకోవాలి అని ఈ రోజులలో నన్ను బలవంతం చేయుట అకారణం కాదు.

నేను ఎప్పుడూ ఏదీ దాచి పెట్టాలి అనుకోలేదు.

***కానీ నా వివశత ఏమిటంటే,***

- శ్రీ ప్రపంచ నాటక రంగంలో నా పాత్ర ప్రత్యక్షంగా, శారీరకంగా ఉన్నప్పుడు వాస్తవాన్ని తెలిపితే, దర్శకుల దృష్టి ఇంకొక దిశకి మళ్ళుతుంది.
- -- అందువల్ల "ఆదర్శాల కొరకు ఏ కర్తవ్య నిష్ఠను నేను అందరిలోను జాగృతం చేయదల్చుకున్నానో", ఆ ప్రయోజనం సిద్ధించదు.
- ✣ వ్యక్తులు ఈ రహస్యాల జంజాటంలో ఇరుక్కుంటారు. అందువల్ల నా వ్యక్తిత్వం కూడా వివాదాస్పదం అవుతుంది.



- శ్రీ అప్పుడు నేను ఏమి చేయాలో, ఇతరుల చేత ఏమి చేయించటానికి నేను పంపబడ్డానో, దానికి చాలా అవరోధాలు ఏర్పడతాయి.
- ✣ నిస్సందేహంగా నా జీవితం అలౌకికతలతో నిండివుంది.

***నా జీవితంలో రహస్యమయ తెరలు ఎన్ని ఉన్నాయి అంటే,***

సమయానికి ముందే వాటిని ఎత్తితే
చాలా అరిష్టాలు సంభవిస్తాయి.

- శ్రీ అందువల్ల నా తరువాత వచ్చేవాళ్ళకి నా జీవితాన్ని ప్రామాణికత అనే గీటురాయితో అన్ని కోణాలలో పరీక్షించి, ఆధ్యాత్మిక విద్య ఎంత సమర్థమైనదో, ఎంత సారగర్భితమైనదో, నిరూపించే బాధ్యతను అప్పగిస్తున్నాను.
- ✣ ఆధ్యాత్మికత అనే ఈ పరుసువేది స్పర్శతో ఒక అతి సాధారణ వ్యక్తి తన తుచ్ఛ కాయ కళేబరాలను స్వర్ణము వలే బహుమూల్యంగా చేసుకొనుటలో ఎలా సఫలత పొందాడో అప్పుడు ప్రజలు తెలుసుకుంటారు.
- శ్రీ దానికి ఇంకా సమయం ఉన్నది. అందువల్ల వాటి మీద తెరలు ఇంకా అలాగే వేసివుండాలి.
- ✣ ఆత్మకథ వ్రాయమని అడిగే వారికి నా సాధనాక్రమం ఎలా నడిచినదో మాత్రమే తెలుపగలను.
- శ్రీ వాస్తవానికి నా ఉపలబ్ధులన్నీ ప్రభు సమర్పిత సాధనాత్మక జీవిత విధానము మీద ఆధారపడినవే.
- -- దీనిని తెలుసుకోగలిగితే, ఆధ్యాత్మిక జీవితం మీద ఆసక్తి కలిగిన ప్రతి ఒక్కరికి, ఆత్మిక ప్రగతి, దాని వల్ల లభ్యమయ్యే విభూతులు పొందే ఆనందమయ మార్గం సులభం అవుతుంది.

✣☆✣

# ఉపాసన కంటే మానసిక పరిష్కారం, భావనాత్మక ఉత్కృష్టతకే ప్రాముఖ్యత ఇవ్వాలి

నా 60 సంవత్సరాల జీవితంలో మొదటి 15 సంవత్సరాలు అందరివలె సాధారణంగా గడిచినవి. తరువాత 45 సంవత్సరాలు ఆధ్యాత్మిక ప్రసంగాలను నా జీవితంలో కలుపుకుంటూ గడిపాను.

✣ ఈ ప్రయోగాలలో పూజ - ఉపాసనల పాత్ర చాలా తక్కువ.

-- రోజుకి 6 గంటలు చొప్పున 24 సంవత్సరాల పాటు నేను చేసిన గాయత్రీ ఉపాసన కంటే దానితో పాటు జోడించబడిన మానసిక పరిష్కారం, భావనాత్మక ఉత్కృష్టతా అభివర్ధన ప్రయత్నాలకు సాధకులు ప్రాముఖ్యత ఇవ్వాలి.

✣ ఆలోచన మరియు కార్యపద్ధతిని పరిష్కృతం చేసుకొని ఉండకపోతే నా ఉపాసనా కర్మకాండ కూడా అనేకుల మంత్ర, యంత్రాలతో కూడిన పూజా, ఉపాసనల వలె నిరర్థకం అయివుండేది.

శ్రీ నా జీవన సాధనను మీరు సఫలం అనుకుంటే, దానికి ప్రధాన కారణము అంతరంగ, బహిరంగ స్థితుల పరిష్కారమే అని తెలుసుకోవాలి.

ఇక పాఠకులకు తెలియడానికి నా సాధనా విధానాలు చెప్తాను.

ఆధ్యాత్మిక జీవితానికి మూడు మెట్లు ఉన్నాయి.

① మాతృవత్ పరదారేషు (పరస్త్రీలను తల్లి వలె భావించి గౌరవించుట)

② పరద్రవ్యేషు లోష్టవత్ (ఇతరుల ధనాన్ని మట్టివలె భావించి ఆశింపకుండుట)

③ ఆత్మవత్ సర్వభూతేషు (అన్ని ప్రాణులను తనవలె భావించి ఆదరించుట)



శ్రీ ఈ మూడింటిని అధిరోహిస్తూ సుదూర లక్ష్యాలను పొందాను.

1. మాతృవత్ పరదారేషు, 2. పరద్రవ్యేషు లోష్టవత్, ఈ మజలీలు వ్యక్తిగతమైన సాధనలు.

✣ ఇవి నాతో నేనే యుద్ధం చేసుకొనుట, నా ఇంటిని నేనే చక్కబరచుకొనే ప్రయత్నాలు.

-- పూర్వజన్మ సంస్కారాలు, సమర్థ గురుని సహాయంతో వీటిని సులభంగానే సాధించగలిగాను.

-- నన్ను కుమార్గము వైపు లాక్కెళ్ళే ధైర్యము చేయటానికి నా మనస్సు అంత మొండిది కాదు, చెడ్డది కాదు. అప్పుడప్పుడు కొంచెం మార్గం నుంచి తప్పుకోవడానికి ఊహ వచ్చినా, ఒక గట్టి దెబ్బ వేస్తే దారికి వచ్చేది.

మనస్సును ఇలా నియంత్రణ చేసుకొనుట వల్ల పాపము, పతనము నుంచి కూడా తప్పించుకోగలిగాను. ఇక ఇప్పుడు అన్ని రకాల ప్రమాదాల నుంచి తప్పించుకున్నాను కనుక హాయిగా ఊపిరి పీల్చుకోగలుగుతున్నాను.

**కబీరుదాసు ఎంతటి స్వచ్ఛమైన జీవితాన్ని జీవించాడు అంటే,**

ఆయన శరీరాన్ని వదిలేస్తూ భగవంతుడితో "ప్రభూ! నువ్వు నాకు భౌతిక జీవితం అనే స్వచ్ఛమైన తెల్లని దుప్పటిని అందజేశావు. నేను దానికి ఎటువంటి మరకలు, మచ్చలు అంటించకుండా, అంతే స్వచ్ఛంగా తిరిగి నీకు ఇచ్చేస్తున్నాను" అని అన్నాడు.

✣ నన్ను కూడా ఆ మార్గంలోనే నడిపించిన పరమాత్మకు అనేక ధన్యవాదాలు.

-- ఆ పదచిహ్నాలను వెతుక్కుంటూ, ఆ ఆధారాలను గట్టిగా పట్టుకొని ఇక మార్గచ్యుతుడయ్యే ప్రమాదం లేని స్థితికి చేరుకున్నాను.

☆✡☆

# మనస్సు లగ్నం కాకపోవటానికి కారణం శ్రద్ధ, విశ్వాసము, ఆకాంక్ష లేకపోవడమే

- ఆధ్యాత్మికత యొక్క కర్మకాండలు అంత కష్టమైనవి కావు. ధృడమైన సంకల్ప బలము ఉండి శ్రద్ధ - నిష్ఠ తగ్గకపోతే ఉపాసనా విధి విధానము దారి తప్పకుండా సాఫీగా నడచిపోతుంది.
- ఒక సాధారణ వ్యాపారి, ఒకే దుకాణములో, ఒకే విధముగా తన పూర్తి జీవితాన్ని ఆనందంగా గడుపుతాడు. అతని మనస్సుకి అది బోరుకొట్టదు.
- -- కిళ్ళీ, సిగరెట్టు అమ్మేవారు రోజుకు 12-14 గంటలు తమ వ్యాపారాన్ని ఉత్సాహంతో ప్రశాంతంగా చేసుకొంటారు.
- -- అటువంటప్పుడు 24 సంవత్సరాలు రోజుకు 6-7 గంటలు గాయత్రీ సాధన చేసే సంకల్పాన్ని నేను ఎందుకు నెరవేర్చలేను?
- శ్రీ ఉపాసన అనేది కిళ్ళీ, బీడీలు అమ్మటం, స్వీట్స్ అమ్మటం, వ్యవసాయం చేయటం కంటే తక్కువ లాభదాయకము, అనవసరం అనుకునే వారికే ఉపాసనలో మనస్సు లగ్నం కాదు.
- -- అనవసరం అనిపించే అరుచికరమైన పనులలో మనస్సు నిలపదు కదా!
- ఎవరైతే పూజా-ఉపాసనల ద్వారా కోరికలు తీర్చుకోవాలి అనుకుంటారో, వారే ప్రారబ్ధ పురుషార్థ న్యూనత వల్ల కోరుకున్న వరదానాలు లభించకపోతే, నిరాశ నిస్పృహలకు లోనవుతారు.
- శ్రీ కానీ నా స్థితి వీరికంటే భిన్నమైనది.



- శరీరము సాధనకు ఒక పనిముట్టు అనుకున్నాను.
- -- వస్తువులను జీవించటానికి అవసరమైన ఇంధనాలుగా మాత్రమే ఉపయోగించాను.
- -- గొప్పవాడిని అవ్వాలని, పేరు తెచ్చుకోవాలి అనే మహత్వాకాంక్ష నాకు ఎప్పుడు రాలేదు.
- నేను ఆత్మను అని నిరంతరము గుర్తుంచుకొనుట వల్ల ఆత్మోత్కర్షకు, ఆత్మ కల్యాణము కొరకు, ఆత్మశాంతి కొరకు, ఆత్మవిస్తారము కొరకు ఎందుకు ప్రయత్నించకూడదు అని అనిపించేది.
- ఎవరైతే తాను శరీరం అని అనుకుంటారో,
  ఇంద్రియాల తృప్తియే ఆనందదాయకం అనుకుంటారో,
  వాసనా-తృష్ణ యొక్క పరిపూర్తి ఎవరి జీవనోద్దేశ్యమో,
  వారికి డబ్బు, హోదా, ప్రశంసా, మొదలైనవే సర్వస్వం.
- భౌతిక సుఖసంపదలే లక్ష్యమైనప్పుడు ఉపాసన ఒక చిన్న ఆటగా మారుతుంది. చేసినా పరవాలేదు, చేయకపోయినా పరవాలేదు.
- చిన్న పిల్లల ఆటవలె చేసుకుని ఏ పుట్టలో ఏ పాము ఉందో అనే భావన తప్ప, సంకల్ప బలం ఉండదు.
- కొంచెం సేపు కూడా మనసు పెట్టకుండా చమత్కారాలు ఆశిస్తూ అడ్డదిడ్డంగా చేసే పూజ-ఉపాసన ఫలించకపోతే, విశ్వాసం కోల్పోయి వాటిని మానివేస్తారు. ఈ పరిణామము సహజమే కదా!
- నిజం ఏమిటంటే, శ్రద్ధ-విశ్వాసము లేకపోవుట మరియు తీవ్రమైన ఆకాంక్ష లేకపోవుట వల్ల ఆత్మిక ప్రగతిని పొందలేకపోతున్నారు.

***

# శ్రద్ధ, విశ్వాసము దృఢంగా ఉంటే ప్రతికూలత కూడా అనుకూలతగా మారుతుంది

✣ శరీరాన్ని పోషించుకొనుటకు, కుటుంబ వ్యవస్థ నడుస్తూ ఉండటానికి కావలసినంత శ్రమ మాత్రమే భౌతిక జీవితంలో నేను తీసుకున్నాను.

శ్రీ ధన సంపాదన లక్ష్యం కూడా అంత వరకే దృష్టిలో ఉంచుకున్నాను.

-- నా అంతఃకరణ నిరంతరం లక్ష్య ప్రాప్తి కొరకు ప్రయత్నిస్తూ ఉండడం వల్ల భౌతిక ప్రలోభాలు మరియు ఆకర్షణలో ఇరుక్కునే పరిస్థితి, అవసరం నాకు ఎప్పుడూ రాలేదు.

శ్రీ నా యొక్క మొత్తం ఆలోచనా విధానం పరమాత్మ యొక్క రాజకుమారుడైన ఆత్మ ఏమి చెయ్యాలి అనే ఆలోచనలకు మాత్రమే పరిమితమైనది.

పై ప్రశ్నలు సులభమైనవే. వాటికి జవాబులు కూడా సులభమైనవే.

శ్రీ పరమాత్మ యొక్క రాజకుమారుడు కేవలము ఉత్కృష్ట జీవితమే జీవించాలి. కేవలము ఆదర్శవంతమైన కార్యపద్ధతులే అవలంబించాలి.

ఈ మార్గము మీద నడవలేని వారికి చాలా భయాలు అనిపించి ఏం ప్రమాదాలు వస్తాయో, బీదరికము ఎలాంటి పరిస్థితులను చూపిస్తుందో, కుటుంబ సభ్యుల నుండి ఏ విమర్శలు ఎదుర్కోవలసి వస్తుందో అనే భయాలు పీడిస్తాయి.

✣ నేను కూడా అనేక మంది యొక్క ఎగతాళి మరియు "చేతకానివాడ్ని" అనే కఠోక్తులు సహించవలసి వచ్చింది.

-- కుటుంబ సభ్యులే నాకు ఎక్కువగా అడ్డుపడ్డారు.



-- వారికి నా నుంచి లభించే అనేక భౌతిక లాభాలను పోగొట్టుకుంటున్నాం అనే భావనతో నా ఆలోచనలు, కార్యపద్ధతిని "మూర్ఖమైనవి"గా అన్నారు.

కానీ ఇది ఎక్కువ సేపు నన్ను బాధించలేదు.
మన నమ్మకము, విశ్వాసము, శ్రద్ధ సుదృఢముగా ఉంటే,
విరోధము ఎంత సేపు ఉంటుంది?

✣ చెడు మార్గము మీద నడిచేటప్పుడు మాత్రమే విరోధ, తిరస్కారాలు స్థిరంగా ఉంటాయి.

-- మంచితనము వ్యక్తిని మాత్రమేకాక ఇతరులను కూడా రక్షించే శక్తి అది.

-- దీనికి అడ్డు తగిలే వాళ్ళు, నిందించే వాళ్ళు త్వరలోనే తమ తప్పును తెలుసుకొని అడ్డుతగలటానికి బదులు సహకరించటం మొదలెడతారు.

-- మన యొక్క ఆస్థా (నమ్మకము), శ్రద్ధ, విశ్వాసము ఎంత గొప్పగా, స్థిరంగా ఉంటాయో, ఎంత దృఢంగా ఉంటాయో, ప్రతికూలత అంత తొందరగా అనుకూలతగా మారుతుంది.

✣ కుటుంబము నుంచి వచ్చే విరోధము ఎక్కువ సేపు నేను భరించవలసి రాలేదు. వాస్తవస్థితి అర్థం కాగానే వారి సందేహాలు దూరమైపోయాయి.

శ్రీ ఆధ్యాత్మిక జీవితంలో నిజానికి ఎప్పుడూ హాని ఉండదు.

-- అప్పుడప్పుడు బాహ్యదృష్టిలో బీదరికం ఉన్నట్లు అనిపించినా, ఇటువంటి వ్యక్తులు ఆత్మిక శాంతి, సంతోషము వల్ల చాల ప్రసన్నంగా ఉంటారు.

-- ఈ ప్రసన్నత మరియు సంతుష్టి ప్రతి ఒక్కరినీ ప్రభావితం చేసి, విరోధులను కూడా సహకరించే వ్యక్తులుగా మారుస్తుంది.

నా కష్టాలన్నీ ఇలాగే నివారించబడ్డాయి.

# చెప్పేవాళ్ళు, వినేవాళ్ళు ఇద్దరూ దొందుకు దొందే

✣ లోభము, మోహము, తృష్ణ అనే ఈ 3 సంకెళ్ళు వ్యక్తులను భవసాగరంలో బోర్ల పడవేసి ముళ్ళ కంచెల మీదకు లాగుతాయి. వీటితో కూడుకున్న వ్యక్తి అసంతృప్తితో, అశాంతితో, వ్యధా వేదనలతో మూల్గుతూ ఉంటాడు.

-- ఈ మూడింటిని తుచ్ఛమైనవిగా అర్ధం చేసుకోగలిగితే,
లిప్సను, కోరికను శ్రద్ధగా మార్చుకోగలిగితే,
మాయ యొక్క బంధనాలు తొలగిపోయి జీవన్ముక్త స్థితి పొందగలము.

ఆత్మ జ్ఞానము పొందగానే నా వ్యక్తిగత భావనలు పరిసమాప్తమై, జీవన లక్ష్యము పొందాలి అనే ఆకాంక్ష నా వ్రేలు పట్టుకొని మార్గదర్శనం చేయటం మొదలెట్టింది. ఇంక లేమి లేదు, దుఃఖమూ లేదు.

✣ శరీరానికి జీవించటానికి ఎంత అవసరమో అంతే సమకూర్చి, పరిమిత సామగ్రితోనే తృప్తి చెందే శిక్షణ యిచ్చి, లోభ - లిప్సలను వేరు చేసేశాను.

శ్రీ కానీ ఏమి చేయగలం?
మనుష్యులందరూ నూనెతో నిప్పును ఆర్పటానికి ప్రయత్నిస్తున్నారు.

-- తృష్ణను ధనముతోను,
వాసనలు-కోరికలను భోగముతోను తృప్తి చెందించటానికి ప్రయత్నిస్తారు.

-- ఇటువంటి ప్రయత్నాలు దావానలాలను మాత్రమే సృష్టిస్తాయని, ఈ మార్గము మీద పయనించేవారు ఎండమావుల భ్రమతో దారి తప్పుతారని,



-- స్మశానాలలోని ప్రేత పిశాచాల వలె వారు ఉద్విగ్న మానసికస్థితిలో ఉండి కుకర్మలే చేయగలరని వీరికి అర్థమయ్యేటట్లు ఎవరు చెప్పగలరు?

చెప్పేవాళ్ళు, వినేవాళ్ళు ఇద్దరూ దొందుకు దొందే.

శ్రీ సత్సంగము ప్రవచనాలు నేను చాలా విన్నాను.
కాని ఆధ్యాత్మికతను అంతరంగములోనికి దింపి అనుసరించమని ప్రేరణ ఇచ్చే జ్ఞానులు నాకు దొరకలేదు.

-- ప్రవచనాలు ఇచ్చేవారి జీవన విధానాన్ని జాగ్రత్తగా గమనిస్తే,
వినేవారి కంటే వారి జీవితాలలోనే ఎక్కువ మాలిన్యాన్ని చూశాను.

వారి నుంచి మనస్సు ఎదురు తిరిగింది.

పెద్ద పెద్ద సత్సంగాలు, సమ్మేళనాలు జరుగుతూ ఉన్నా కాని నాకు వాటిని చూడటానికి, వినటానికి మనస్సు ఒప్పేది కాదు.

శ్రీ ప్రకాశము నాకు లభించింది. కానీ అది నాకు నా అంతరంగం నుండే లభించింది. బయట నుంచి కాదు.

-- నా ఆత్మయే సాహసించి తన చుట్టూ ఉన్న వలను ఛేదించే ధైర్యము ఇచ్చింది. అప్పుడే ఫలితాలు పొందగలిగాను.

శ్రీ ఇతరుల మీద ఆధారపడి జ్ఞాని అనిపించుకున్నవారు, బహుశా నన్ను కూడ అజ్ఞానిని చేసి ఉండేవారు.

✣ ఎవరికైనా ప్రకాశము (జ్ఞాన జ్యోతి) లభిస్తే అది ఎప్పుడూ లోలోపల నుంచే లభిస్తుంది అన్నది నాకు అర్థం అయినది.

కనీసము నా వరకు యిది తథ్యము అని నిరూపణ అయినది.

# భౌతికవాదులే నిజమైన త్యాగులు, తపస్వులు

సాధారణంగా చాలా మంది ఆధ్యాత్మిక జీవనము చాలా కష్టసాధ్యము అంటారు. కాని నా వ్యక్తిగత అనుభవము దీని కంటే సర్వదా భిన్నము.

- నిజానికి వాసన, తృష్ణలతో నిండి ఉన్న జీవితమే చాలా కఠినమైనది.
- ఈ స్థాయిలో జీవించే వ్యక్తి ఎంత శ్రమ పడతాడో, ఎంత బాధ పడతాడో, చూస్తూ ఉంటే, ఆధ్యాత్మిక జీవితంలోని కష్టాలు నగణ్యమనే చెప్పవచ్చు.

ఇంత శ్రమ, ఇంత బాధ పడినా, ఒక్క క్షణం కూడా సంతోషం ఉండదు. కోరికలను తీర్చుకోవటానికి చెప్పలేనంత ప్రయాస పడాలి. కాని ఆ కోరిక పూర్తి కాకముందే వంద క్రొత్త అభిలాషల సమూహం ఏర్పడతాయి.

***ఇవంతా ఎంత గందరగోళం అంటే,***

ఎంత పెద్ద సఫలత పొందినా వ్యక్తికి తృప్తి లేదు, సంతోషం లేదు.

- ఒక చిన్న సఫలత పొందటానికి ఎంత అలసిపోయే శ్రమ చేయవలసి వస్తుందో తెలిసినా, దాని కంటే పెద్ద సఫలత పొందటానికి నాలుగురెట్లు, పదిరెట్ల బాధ్యత పైన వేసుకుంటారు.
- గతి తీవ్రమవుతున్న కొద్దీ సమస్యలు ఎక్కువవుతాయి. ఝుంజాటము ఎక్కువవుతుంది.
- వాటిని సవరించుకోవటానికి దేహము, మనస్సు, ఆత్మ యొక్క మొత్తము శక్తి ఖర్చయిపోతుంది.



- సామాన్య శారీరిక, మానసిక శక్తులతో సురసలాంటి అభిలాషలను పూర్తి చేయటానికి అవినీతి, అనాచార మార్గాలను ఎన్నుకోవలసి వస్తుంది.

***ఎన్ని పాపకర్మలు చేసినా ఈ అనంత అభిలాషలు, కోరికలు ఎప్పటికి తీరుతాయి?***

- పొందిన ఉపలబ్ధులను, దానికి పడ్డ నిరంతర మానసిక ఉద్వేగం మరియు వాటి వల్ల భవిష్యత్తులో రాబోయే ఘోర ఫలితాలు ఈ రెండింటిని కలిపి చూస్తే, ఆ లాభాలను అతి తుచ్ఛముగానే భావించవలసి వస్తుంది.

సాధారణ వ్యక్తులు నిరంతరం బాధపడుతూ, ఏడుస్తూ, రోషము, శోకముల బారిపడుతూ, జీవచ్ఛవముల వలె జీవితాన్ని గడుపుతున్నారు.

- నిజానికి వీరిని నిజమైన తపస్వులుగా గుర్తించాలి.
- ఇంత కష్టము, త్యాగము, ఉద్వేగము, ఆత్మిక ప్రగతి మార్గములో భరించ గలిగితే ప్రతి వ్యక్తి యోగి, సిద్ధపురుషుడు, మహామానవుడు, దేవతే కాక భగవంతుడు కూడా అయిపోగలిగేవాడు.

సాధారణ మానవులు పాపము ఏమీ పొందలేరు, చాలా కోల్పోతారు.

- నిజానికి వీతే నిజమైన త్యాగులు, తపస్వులు, బలిదానము చేసేవారు.

ఎందువలన అంటే, వీరు అత్యధిక శ్రమతో, పాపములతో సంపాదించినది బంధువర్గానికి ఇచ్చి స్వయముగా ఉత్తి చేతులతో వెళ్ళిపోతారు.

- అందువల్ల నాకు ఇతరుల సుఖము కోసం స్వయముగా యింత కష్టపడే వారు మహాత్ములు, జ్ఞానులు, పరమార్థీ పురుషులు అనిపిస్తుంది.
- వీరు తమని తాము మోహగ్రస్తులమని, పాపాత్ములమని, పదభ్రష్టులమని అనుకున్నా, వీరు నా దృష్టిలో గొప్పవారే.

# ఆధ్యాత్మిక జీవితంలోనే కష్టాలు తక్కువ, లాభం చాలా ఎక్కువ

✣ నా చుట్టూ ఉన్న అసంఖ్యాక మానవ దేహధారుల యొక్క అంతరంగ, బహిరంగ జీవితాన్ని చూస్తే, వీరందరి కంటే ఎక్కువ సుఖమయమైన, ఆనందదాయకమైన జీవితాన్ని నేను జీవించానని చెప్పగలను.

*నాకు జరిగిన హాని ఏమిటంటే,*

కాస్త తక్కువ సంపన్నమైన జీవితాన్ని జీవించాను.

✣ వస్తుసామగ్రి నా దగ్గర తక్కువ ఉండటం వల్ల బీదవాడిలాగ కన్పించాను. సంపద లేకపోవటం వల్ల ప్రపంచము నన్ను చిన్నవాడ్ని అనుకుంది. అందుచేత అది నన్ను పట్టించుకోలేదు.

ఇంతకంటే ఎక్కువ హాని ఆధ్యాత్మిక పథములో ఎవరికీ జరుగదు.

శ్రీ దీని వల్ల నాకు ఏమి హాని జరుగలేదు. నా ఏ పనీ ఆగలేదు.

ఇతరులు షడ్రసోపేతమైన వ్యంజనాలు తింటే, నేను బార్లీ, శెనగలు మాత్రమే తిని సర్దుకున్నాను.

✣ వారు నాలిక పైన నియంత్రణ లేక రోగాల పాలైతే, నేను తిన్న ఈ చౌక ఆహారం బాగా అరిగేది. శరీరము రోగ రహితముగానే ఉండేది.

-- నేను పోగొట్టుకున్న దేమిటి? నాలిక యొక్క క్షణికమైన రుచి పోగొట్టుకుని, "బాగా ఆకలి వేస్తే తలుపు కూడ అప్పడం అవుతుంది" అనే సామెతను సార్థకం చేశాను. నాకు అంత జీర్ణశక్తి ఉండేది.



ఇంక రుచి గురించి అడిగితే, విలాసవంతులైన వారి ఆహారం కంటే, నా యొక్క బార్లీతో తయారు చేసిన రొట్టె ఎక్కువ రుచిగలది అనిపిస్తుంది.

ఇతరులు ధనము సంపాదించి మంచి బట్టలు, మంచి ఇల్లు మొదలైనవి చేకూర్చుకుని తమ అహంకారాలను పెంపొందించుకుంటే,

✣ నేను స్వల్ప సాధన సామగ్రితో వారిలాంటి విలాసపూరిత వాతావరణాన్ని పొందలేక పోయినా,

సాధారణ జీవితము (ప్లెయిన్ లివింగ్) వల్ల పొందిన ఆత్మ సంతోషము, ఆనందము ముందు వారి విలాసమయ జీవితము ఎందుకూ పనికిరాదు.

శ్రీ బాల బుద్ధిగలవారు నన్ను వెక్కిరించినా,

అవగాహన కలవారు నా సాధారణ జీవితము యొక్క తెర వెనకాతల ఉన్న గొప్పతనాన్ని గుర్తించి, దాని ముందు వారి శిరస్సులు వంచారు.

మరి వారు లాభంలో ఉన్నారా, నేనా?

శ్రీ వాస్తవ స్థితిని జాగ్రత్తగా గమనిస్తే, తక్కువ పరిశ్రమ, తక్కువ రిస్కులు, తక్కువ బాధ్యతలు తీసుకొని నేను శారీరికంగా, మానసికంగా ఎక్కువ సుఖంగా ఉండుటయే కాక, సన్మానము కూడా ఎక్కువే పొందాను.

పిచ్చివాళ్ళు పిచ్చివాళ్ళను ప్రశంసిస్తే నాకేమి అభ్యంతరం లేదు. వ్యక్తిగతంగా నాకే బాధ లేదు.

✣ ఆత్మ నుంచి పరమాత్మ వరకు, సజ్జనులు, దూరదృష్టి కలవారు అందరూ నా జీవన ప్రక్రియా పద్ధతిని ప్రశంసించారు.

ఇందులో కష్టాలు తక్కువ, లాభం చాలా ఎక్కువ.

***

# భౌతికవాదంతో పొందేది తక్కువ పోగొట్టుకునేది ఎక్కువ

- కోరికలతో, అతి ఎక్కువ ఖర్చులతో ఉండే కృత్రిమమైన జీవితాన్ని పాపము - పతనము అనే చక్రములు గల బండి ద్వారానే మోయగలము.

  నా జీవిత విధానం అంతా తేలికైనదే.
  ప్రక్క బట్టలు చంకలో పెట్టుకోవటం, బయలుదేరటం.
  ఏ అలసటా లేదు. ఏ వ్యథా లేదు.

- ఆదర్శవంతమైన జీవితమే అతి సరళమైనదని నా వ్యక్తిగత అనుభవము. దానిలో ప్రకాశము, సంతోషము, ఉల్లాసము, అన్నీ ఉన్నాయి.

"దుష్టులు ఆక్రమణ చేసి ఏదైన హాని కలగచేస్తే?" అని ప్రశ్నిస్తే, ఈ రిస్క్‌లు పాపభూయిష్టమైన జీవిత విధానంలో కూడా ఉంటాయికదా!

- సంతులు, సేవ చేసేవాళ్ళు ఎన్ని కష్టాలు సహించవలసి వస్తుందో, అంత కంటే చాలా ఎక్కువ కష్టాలను ఈర్ష్యా, ద్వేషము మరియు ప్రతీకారము మొదలైన కారణాల వల్ల భౌతిక జీవితంలో పడవలసి వస్తుంది.

-- హత్యలు, ఆక్రమణలు, దొంగతనాలు, దోపిడీలు, మోసాలు మొదలైన వాటికి భౌతిక జీవితం మీద తీపి వున్నవాళ్ళే గురికావటం చూస్తాం.

క్రైస్ట్, సోక్రటీస్, గాంధీలాంటి వ్యక్తులు అతి తక్కువ సంఖ్యలోనే ఆదర్శ మార్గంలో చనిపోయారు. వీరి కంటే వేయిరెట్లు భౌతిక క్షేత్రంలోనే హత్యలకు గురి అవుతూవుంటారు.



తన సర్వస్వాన్ని దానం ఇచ్చి బీదరికం వహించిన భామాషాలాంటి వాళ్ళను వేళ్ళ మీద లెక్కపెట్టవచ్చు.

కానీ మోసాలు, నమ్మక ద్రోహాలు, వ్యసనాలు, వ్యభిచారం, ఆక్రమణలు, రోగాలు, మూర్ఖత్వం వల్ల అనేక మంది ధనవంతులు, బీదవారుగా మారటం ప్రతీ రోజు చూస్తున్నాం, వింటున్నాం.

- ఆధ్యాత్మిక క్షేత్రములో నష్టపోవుట, ఇతరుల ఆక్రమణ, దుఃఖములు తక్కువ. భౌతిక క్షేత్రములోనే ఇవి చాలా ఎక్కువ.

- ఈ సత్యాన్ని సరిగా అర్థం చేసుకోగలిగివుంటే,
  వ్యక్తులు ఆదర్శవంతమైన జీవితం జీవించటానికి భయపడరు.
  అంతే కాకుండా భౌతిక లిప్తలో ఇరుక్కొని బోర్లా పడే మూర్ఖత్వం చేయరు.

- తృష్ణ, వాసన, ప్రలోభముల ద్వారా వ్యక్తి పొందేది తక్కువ,
  పోగొట్టుకునేది చాలా ఎక్కువ అనేది నా వ్యక్తిగత అనుభవం.

-- నేను పోగొట్టుకున్నది నగణ్యము, అతి స్వల్పము.

**కానీ ఎంత ఎక్కువ పొందానంటే,**

- నాకు మళ్ళీ మళ్ళీ ప్రతి వ్యక్తికీ ఉత్కృష్టమైన, ఆదర్శవంతమైన పరంపరను పాటించమని చెప్పాలని అనిపిస్తుంది.

  కాని విషయము కొంచెం కష్టం.

- నేను నా అనుభవాల సాక్షిగా ఉజ్వలమైన జీవితము జీవించండి అని గోలచేస్తూ సంవత్సరాలు గడిచిపోయాయి.

-- కానీ ఎంత మంది దానిని విన్నారు?
   విన్నవాళ్ళలో ఎంత మంది దాన్ని పాటించారు?

# జీవన సాధన అనే బండికి ఉండే రెండు చక్రాలు - "ఉపాసన, ఆంతరిక ఉత్కృష్టత"

నేను 24 సంవత్సరాల పాటు నిరంతరము గాయత్రీ పురశ్చరణలలో నిమగ్నమై, ఉపాసన యొక్క ఒక మహత్వపూర్ణమైన అధ్యాయాన్ని పూర్తి చేశాను.

✣ కానీ భావనాత్మక ప్రక్రియను జీవన సాధనతో పాటు కలిపినప్పుడే, ఈ ఉపాసన కర్మకాండ యొక్క సాఫల్యము లభించింది.

☝ ఇతరుల వలె యంత్ర-మంత్రముల కర్మకాండ మాత్రమే చేసివుంటే, జీవన దేవతా సాధన యొక్క ప్రాముఖ్యత విస్మరిస్తే,

నిస్సందేహముగా నాకు కూడా ఏమీ లభించేది కాదు.

తంత్ర, మంత్రము గురించి పూర్తి అవగాహన ఉన్నప్పటికీ జీవన దేవతా సాధన చేయకుండా కర్మకాండలలోనే సంవత్సరాలు తరబడి నిమగ్నమై యున్న వాళ్ళు అనేకులు నాకు తెలుసు.

✣ కానీ పరిశీలనగా చూస్తే వారు ఏమీ పొందలేకపోయారు అనేది స్పష్టమైంది.

-- వారిలో తమని తాము మోసము చేసుకొనే ఆత్మవంచన చూశాను. దీని ఆధారముగా వారు ఈ జన్మలో కాకపోతే, చనిపోయిన తరవాత స్వర్గములో సుఖాలు లభిస్తాయి అనే భ్రమలో ఉన్నారు.

**కానీ నా ఉద్దేశ్యము, నా భవిష్య వాణి ఏమిటంటే,**

వీరిలో ఏ ఒక్కరికీ స్వర్గము మొదలైనవి లభించవు.

ఏ విధమైన సిద్ధులు, చమత్కారాలు లభించవు.



☝ సాధకుడి యొక్క జీవన క్రమము ఉత్కృష్టత వైపు ఒక క్రమబద్ధ ప్రణాళికను అనుసరిస్తూ ముందుకు వెళుతూ ఉండాలి.

అతని దృష్టికోణములో మంచితనము వైపు మార్పు రావాలి.

-- అతను చేసే పనులలో, క్రియాకలాపాలలో ఒక ఆధ్యాత్మవాదికి అనుకూలమైన రీతి నీతులు కలిగి ఉన్నప్పుడే అతని కర్మకాండ కాని, పూజా పారాయణాలు కాని ఫలితాలను ఇస్తాయి.

☝ ధూర్తులు, స్వార్థపరులు, పిసినారులు మరియు శరీరము, పిల్లల కొరకు మాత్రమే జీవించేవాళ్ళు తమ ఆలోచనలు, కార్య పద్ధతుల్ని పరిష్కరించుకోకపోతే, వారికి తీర్థయాత్రలు, వ్రతాలు, ఉపవాసాలు, కీర్తనలు, ధ్యానాలు మొదలైన వాటి వల్ల ఏ లాభమూ ఉండదని స్పష్టంగా చెప్తున్నాను.

ఈ కర్మకాండలన్నీ ఉపయోగకరమైనవే. కానీ వీటి ఉపయోగము ఒక వ్యాసము వ్రాయటానికి పెన్నువలె మాత్రమే ఉంటుంది.

పెన్ను లేకుండా ఎలా వ్రాయగలం?

పూజా, ఉపాసన లేకుండా ఆత్మిక ప్రగతి మాత్రం ఎలా సంభవం?

కానీ బౌద్ధిక వికాసము జరుగకుండా, కేవలము కాగితము, పెన్ను ఆధారముగా వ్యాసములు, కవితలు వ్రాయలేము.

✣ ఆంతరిక ఉత్కృష్టత కూడా బౌద్ధిక వికాసము లాంటిదే. పూజ-ఉపాసన, కర్మకాండలు మంచి పెన్ను లాంటివి.

-- ఈ రెండింటి సమన్వయము వల్లనే పని జరుగుతుంది.

☝ అందుచేత ఉపాసన మరియు ఆంతరిక ఉత్కృష్టత అనే రెండు చక్రాలు, నా జీవన-సాధన అనే బండికి ఉండేటట్టు చూసుకొన్నాను.

✣☆✣

# పూజ యొక్క 6 గంటలు మిగిలిన 18 గంటలకు ప్రేరణ ఇచ్చేది

నేను చేసిన ఉపాసనలో రహస్యము ఏమీ లేదు.

✥ గాయత్రీ మహా విజ్ఞానములో వివరించినట్లే నేను గాయత్రీ మంత్రము యొక్క అతి సామాన్యమైన ఉపాసన చేసుకొన్నాను.

*ఒకటి మాత్రము గుర్తుంచుకోండి,*

✥ ఉపాసన చేయటానికి ఎంతసేపు కూర్చున్నా, ఆ సమయం అంతా పరబ్రహ్మం యొక్క, పరమ తేజోమయి సత్తా, గాయత్రీమాత యొక్క దివ్య ప్రకాశం నా రోమరోమంలో ఓత ప్రోతమౌతున్నది మరియు

-- ప్రచండ అగ్నిలో పడవేసిన ఇనుము ఎలా ఎర్రగా అగ్నివలె మారుతుందో నా యొక్క నగణ్యమైన అస్తిత్వము దివ్య తేజోమయంగా మారుతోంది అనే భావనచేస్తూ ఉండేవాడిని.

-- నా ఇష్టదేవత వలే నా స్థాయి కూడా ఉత్కృష్టమవుతున్నది అనే భావన నిరంతరమూ ఉండేది.

✥ శరీరము యొక్క కణకణములో గాయత్రీ మాత యొక్క బ్రహ్మవర్చస్సు ఉండటం వల్ల నా శరీరంలోని ప్రతి అవయవం జ్యోతిర్మయం అయినది.

-- ఆ అగ్నిలో ఇంద్రియముల లిప్సలన్నీ కాలి భస్మమైపోయినవి.

-- ఆలస్యము మొదలైన దుర్గుణాలు నశించాయి.

-- రోగ వికారములు ఈ అగ్నిలో కాలిపోయాయి.



ॐ పూజ యొక్క 6 గంటలు, మిగిలిన 18 గంటలకు ప్రేరణను ఇచ్చేది.

-- ఏ పని చేస్తున్నా, ఇష్ట దేవత యొక్క ఈ తేజస్సే నాకు మార్గదర్శకం చేసేది.

ఆయన సంకేతానుసారమే నా యొక్క ప్రతి పనీ, క్రియ జరుగుతున్నది. నేను లాలస, లిప్స, తృష్ణ లేక వాసనలతో ప్రేరితమై ఏ పని చేయుటలేదు.

-- తల్లి ఏ విధంగా చిన్న పిల్లవాడి వేలు పట్టుకొని నడిపిస్తుందో, అదే విధంగా ఆ దివ్యసత్తా నా మస్తిష్కాన్ని పట్టుకొని ఉచ్చ ఆలోచనలను ఆలోచించటానికి, మరియు శరీరాన్ని పట్టుకొని ఉచ్ఛ ఆదర్శాల వైపు నడవటానికి వివశుడుని చేసింది.

✥ ఉపాసన తరువాత మెలుకువగా ఉన్న ప్రతిక్షణం, శారీరక నిత్య కర్మలు, ఉపాసన, స్వాధ్యాయము, చింతన, శరీర పోషణ నిమిత్తం చేసే పనులు, కుటుంబ వ్యవస్థ మొదలైన అన్ని క్రియలు, ఆ పరమేశ్వరుడే నియోజన, సంచాలన చేస్తున్నాడనే అనుభూతి నిరంతరం ఉండేది.

✥ రాత్రి పడుకొనే 6 గంటలు ఎంత గాఢంగా నిద్రపోయేవాడినంటే, సమాధి స్థితిలో ఉన్నానా అని అనిపించేది.

-- తల్లి ఒడిలో నన్ను నేను సమర్పించుకొని,
పరమ శాంత సంతుష్ట భూమికలో ఆత్మసత్తాతో తాదాత్మ్యత చెందేవాణ్ణి.

-- లేచిన తరువాత క్రొత్త జీవితము, క్రొత్త ఉల్లాసము, మార్గదర్శనము నా ముందు నడుస్తూ పథ ప్రదర్శనకు తయారుగా ఉండేవి.

పూర్తి తత్పరతతో, తన్మయత్వముతో ఈ జప-ధ్యానముల సాధనా క్రమము సక్రమముగా నడచినది.

☆✡☆